# హరిత అంబర్‌పేటగా తీర్చిదిద్దుతా..

## హరితోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూన్ 19: అంబర్‌పేట నియోజకవర్గాన్ని ఆకుపచ్చని అంబర్‌పేటగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ వేణుగోపాల్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సాయిబాబా, పారిశుధ్య సూపర్‌వైజర్లు, కార్మికులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, కనివేట నర్సింగ్‌రావు, రమేశ్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, నరహరి, శ్రీహరి, శ్రీనివాస్, పల్లె భారతిరెడ్డి, పద్మజముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా హరితోత్సవం**

అంబర్‌పేట, జూన్ 19: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏటీఐలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులిజగన్, సీనియర్ నాయకుడు గరిగంటి రమేశ్, నాయకులు నగేశ్ గౌడ్, డి.విజితారెడ్డి, మురళీకృష్ణ, మాధవరెడ్డి, ఎం.జనార్దన్, చందర్‌చారి, జేడీ రాహుల్, దిలీప్‌కుమార్, బాబా గౌస్ పాషా, ప్రకాశ్‌రెడ్డి, శంకర్, యూసుఫ్, ఖలేద్, కనకయ్య, నాగమణి, దుర్గ, వెంకటమ్మ, అండాలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



శివంరోడ్డులోని ఏటీఐ కేంద్రంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, డీసీ వేణుగోపాల్

**మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో..**

అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి తురాబ్‌నగర్‌లోని తెలంగాణ మైనార్టీస్ గర్ల్స్ రెసిడెన్సియల్ స్కూల్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మహేందర్, హబీబ్, జమీల్, ఎం.ఎస్.రెడ్డి, విజయ్, సోహెల్, బాలమణి, ప్రసూన, అనసూయ, స్రవంతి, రేణుక పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి



మొక్క నాటుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

**కాచిగూడలో..**

కాచిగూడ,జూన్ 19: ఎక్కాల కన్నా ఆధ్వర్యంలో కాచిగూడలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నాసింగ్, అశోక్‌రెడ్డి, శివరాజ్, సాగర్, గోపాల్, యాదయ్య, కొండయ్య, సంగప్ప, అంజమ్మ, సునీత, ప్రియ, లక్ష్మి, మంజుల, భూమమ్మ, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ బోనాలకు ఆహ్వానం..



గోల్కొండ బోనాలకు రావాలంటూ రావాలంటూ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ ఆరెళ్ల జగదీశ్ యాదవ్ ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు. కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, సభ్యులు నర్సింగ్‌రావు, రాము, నాయకులు సాయికిరణ్ పాల్గొన్నారు.

- కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌కు గోల్కొండ బోనాల ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ ట్రస్టు బోర్టు చైర్మన్ ఆరెళ్ల జగదీశ్‌యాదవ్ టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

**- మెహిదీపట్నం, జూన్ 19**



గోల్కొండ కోటలో జూన్ 22న ప్రారంభం కానున్న ఆషాఢ బోనాల్లో భాగంగా కులవృత్తుల సంఘం ఆధ్వర్యంలో జరిగే నజర్ బోనానికి రావాలంటూ కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్‌కు సంఘం అధ్యక్షుడు సాయిబాబా చారి, నాయకులు శ్రీకాంత్ చారి ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు.

**- మెహిదీపట్నం, జూన్ 19**

## బోనాలు విజయవంతం చేయాలి

మెహిదీపట్నం, జూన్ 19 : బోనాలను విజయవంతంగా నిర్వహించాలని, పోలీసులకు సహాయ, సహకారాలు అందించాలని నగర అడిషినల్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ అన్నారు. సోమవారం సాయంత్రం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మైత్రి, పీస్ కమిటీ సభ్యుల సమావేశానికి విక్రమ్ సింగ్ మాన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ కిరణ్‌ఖరె ప్రభాకర్ ,కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, గోల్కొండ, లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, మాధవీలత, మైత్రి, పీస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న అక్కన్న మాదన్న దేవాలయ కమిటీ సభ్యులు

చార్మినార్, జూన్ 19 : బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలను పూర్తిచేస్తున్నామని అక్కన్నమాదన్న దేవాలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అక్కన్న మాదన్న మహాంకాళి దేవాలయ 75వ వార్షిక బోనాలు, శ్రీ మహంకాళి ఉత్సవాలను జూలై 7 నుంచి 18 వరకు వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాందేవ్ అగర్వాల్, సలహాదారులు రాజారత్నం, డాక్టర్ భరత్ ప్రకాశ్, కోశాధికారి సతీశ్ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.పి. క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## మొహర్రం ఏర్పాట్లపై సమీక్ష

చార్మినార్, జూన్ 19 : వచ్చే మొహర్రం సందర్భంగా కమిటీలోని కీలక వ్యక్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సంతాప దినాల్లో అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ అంజుమన్ అలావి అక్బరీ కమ్యూనిటీ ఉపాధ్యక్షుడు మీర్ హైదర్ అలీ జాఫ్రీ సూచించారు. సోమవారం మీర్‌చౌక్ ఏసీపీ దామోదర్‌రెడ్డిని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సమావేశంలో రెయిన్‌బజార్, భవానీనగర్ పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు రంజిగ్‌కుమార్ గౌడ్, అమ్జదుఖాన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం షియా కమ్యూనిటీ సంవత్సర కాలెండర్‌ను ఏసీపీ దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

గోల్నాక, జూన్ 19: స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.సోమవారం డివిజన్‌లోని ఓవైసీనగర్‌లో ఆయన పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యతో పాటు రంగు మారిన కలుషిత నీటి సరఫరాతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలి ఆయన అధికారులకు సూచించారు.

## సౌకర్యాలను కల్పించడంలో కాంట్రాక్టర్ విఫలం..

కాచిగూడ,జూన్ 19: కాచిగూడ స్లాటర్‌హౌజ్‌లో సౌకర్యాలను కల్పించడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని కాచిగూడ స్లాటర్‌హౌజ్ కబేళ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు ఆరోపించారు. సోమవారం విలేకరులతో గోపాల్‌రావు మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలోని ఏ స్లాటర్‌హౌజ్‌లో లేని విధంగా కాంట్రాక్టర్ రోజుకో కొత్త రూల్స్ కాచిగూడ కబేళలో పెడుతున్నారని, దీంతో స్లాటర్‌హౌజ్‌పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు హెచ్.రమేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ద్వారకానాథ్, కార్మికులు పాల్గొన్నారు.

## కంటి జబ్బులను అశ్రద్ధ చేయవద్దు

కాచిగూడ,జూన్ 19: కంటి జబ్బులను అశ్రద్ధ చేయవద్దని కాచిగూడ డివిజన్ కంటివెలుగు ఇన్‌చార్జి డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి అన్నారు. రెండు నెలలుగా కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రానికి ప్రజల నుంచి విశేష ఆధరణ లభిస్తుంది. ఈనెల 30 వరకు మున్నూరుకాపు సంఘంలో కంటి వెలుగు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు మెడికల్ అఫీసర్ డాక్టర్ సంపత్, టి.రాజు, అమ్రిన్ సుల్తానా, శ్రీదేవి, ఇందిరా, లావణ్య పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ దొంగ అరెస్ట్..

కాచిగూడ,జూన్ 19: సెల్‌ఫోన్ దొంగతనానికి పాల్పడి, తప్పించుకుని తిరుగుతున్న యువకుడిని కాచిగూడ రైల్వేపోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు వివరాల ప్రకారం తలబ్‌కట్ట ప్రాంతానికి చెందిన బద్రోద్దీన్ కుమారుడు సోయల్(27)జులాయిగా తిరుగుతూ ఉదయం, రాత్రి సమయాల్లో రైల్వేస్టేషన్ల వద్ద ప్రయాణికుల వద్ద డబ్బులు, సెల్‌ఫోన్‌లను దొంగలిస్తుంటాడు. 2020 నుంచి తప్పించుకుని తిరుగుతున్నా సోయల్‌ను సోమవారం కాచిగూడ రైల్వేపోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపారు.

## ఐదు డివిజన్‌లలో అభివృద్ధి పనులు

కాచిగూడ,జూన్ 19: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుతుగున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జనాభా అవసరాలకు అనుగుణంగా గత పాలకులు నియోజకవర్గంలో రోడ్లు, తాగునీటి, డ్రైనేజీ సమస్యలను పట్టించుకోలేక పోవడంతో ప్రస్తుతం ఆ సమస్యలు పుట్టుకొస్తున్నాయన్నారు. కాచిగూడ డివిజన్ కాశీరాంజీరాలోరూ.50 లక్షలతో నూతన సీసీ రోడ్డు, పర్వారీశ్‌భాగ్‌లో రూ.22 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని పలు బస్తీలలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, సునీల్‌బిడ్లాన్, రమేశ్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, జలమండలి ఏఈ భావన, డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, శేషు, మహేశ్‌కుమార్, జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, రాము, సుభాశ్‌పటేల్, మన్నె శ్రీనివాస్‌యాదవ్, బబ్బి, భీంరాజ్, సంతోశ్, రవి యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.



కాశీరాంజీరాలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్,

## రూ.30 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

గోల్నాక, జూన్ 19: రూ.30 కోట్ల ప్రత్యేక నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ల పనులు వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని ఖాద్రీబాగ్‌లో రూ.38 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ దూసరిలావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాజాగా ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి రూ. 30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో రూ.12 కోట్ల వ్యయంతో 54 ప్రాంతాల్లో సీసీ రోడ్ల ఏర్పాటుతో పాటు మరో రూ.18 కోట్ల వ్యయంతో 99 ప్రాంతాల్లో డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ల వ్యవస్థను ఆధునీకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ ప్రవీణ్‌కుమార్, మనోహర్‌తో పాటు బస్తీవాసులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గోల్నాక ఖాద్రీబాగ్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలసి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## సమాజ సేవలో ముందుండాలి

కాచిగూడ,జూన్ 19: సమాజ సేవ చేయడానికి యువతి, యువకులు ముందుకు రావాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్త పిలుపునిచ్చారు. అవోపా బ్యాంక్‌మెన్ చాప్టర్(హైదరాబాద్)ఆధ్వర్యంలో టాప్ ర్యాంకర్స్ కార్యక్రమం కాచిగూడ వైశ్య హాస్టల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై మాట్లాడుతూ.. సేవ భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని, ఆ దిశగా నేటి యువత మానవత దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ అకెళ్ల రాఘవేంద్ర రావు, పి.వి రమణయ్య, జి.జగ్గయ్య, కె.రామనందం, టీఎల్‌వీ రావు, తదితరులు పాల్గొన్నారు.